క్లుప్తంగా

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

శాంతినగర్: కేవీపీఎస్ సంఘం నూతన డైరీని మంగళవారం శాంతినగర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, జెడ్పీటీసీ రాజు, పరంజ్యోతి, రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, తిప్పన్న, సామేల్, విజయ్‌కుమార్, బుచ్చన్న పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం



ధరూరు: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ విజయ్ కుమార్‌ను కాంగ్రెస్ మండల నాయకులు కలిసి సన్మానించారు. సాయంత్రం మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, జాకీర్, కుర్వ శ్రీనివాసులు, రామిరెడ్డి, దేవన్న, నాగన్న, సురేష్‌లతో పాటు పలువురు కలిసి శాలువా, బొకేతో సన్మానించారు. పారుచర్ల, ఖమ్మంపాడు గ్రామాలకు చెందినప నాయకులు ఎస్‌ఐని మర్యాదరపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



మానవపాడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం డాక్టర్ రిజ్వానా తాన్విర్ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణుల్లో రక్తహీనత గురైన వారికి ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో నార్మల్ కాన్పులు చేసుకోవాలని సూచించారు. జల్లాపురం సబ్‌సెంటర్‌లో 22మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రసన్నకుమారి, పరిమల, యాదమ్మ, రేవతి, ఆశలు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కృష్ణంరాజు



మల్దకల్: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా విఠలాపురం గ్రామానికి చెందిన కృష్ణంరాజును ఎన్నుకున్నారు. మంగళవారం మల్దకల్‌లో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

టెలికాం అడ్వైజర్ మెంబర్‌గా స్వప్న

రాజోళి: బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్న టెలికాం అడ్వైజర్ మెంబర్‌గా నియమితులయ్యారు. రాజోళి గ్రామ పంచాయతీకి చెందిన స్వప్న బీజేపీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. మంగళవారం గద్వాల్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆమెకు నియామక పత్రం అందజేశారు. పార్టీలో చురుగ్గా పని చేసిన ఆమెను అడ్వైజర్ మెంబర్‌గా తీసుకోవడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు పీయూ ముట్టడి

గద్వాల అర్బన్: ఉమ్మడి జిల్లాలోని యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తూ, అక్రమాలకు పాల్పడుతూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్, వెంకటేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వారి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ నిర్వహించాల డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పీయూను ముట్టడించనున్నట్లు తెలిపారు. కార్యక్రజుమంలో సతీష్, నరేష్, మురళీ, దినాకర్ ఉన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

గట్టు: కర్ణాటకలోని రాయచూర్ నుంచి రాయలసీమకు తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం బల్గెర చెక్ పోస్టు వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా.. కర్ణాటకలోని యరగెరలో ఉన్న ఓ బార్ నుంచి కారులో యరగేర, లింగన్‌ఖాన్‌దొడ్డికి చెందిన సుదర్శన్, రాజుగౌడు, నరేష్‌గౌడ్ మద్యాన్ని అక్రమంగా రాయలసీమకు తీసుకెళ్తున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా బల్గెర చెక్ పోస్టు వద్ద రాయచూర్ రోడ్డు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న ఈ కారును ఆపి తనిఖీ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. కారులో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని 20 బాక్సుల్లో సుమారు రూ.76,800 విలువైనది తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



రోడ్లున్నా.. బస్సు సౌకర్యం లేదు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



రోడ్డు ఉన్న బస్సు సౌకర్యం లేని బిజ్వారం



నాగర్‌దొడ్డి నుంచి స్టేజీ వరకు కాలినడకన వస్తున్న మహిళలు

మల్దకల్: ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించినప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. 'అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న చందంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని సద్దలోనిపల్లి నుంచి నేతువానిపల్లి వరకు 10ఏళ్ల క్రితం కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మించారు. కుర్తిరావుల చెర్వు నుంచి అయిజ రోడ్డు వరకు, తాటికుంట నుంచి స్టేజీ వరకు, నాగర్‌దొడ్డి నుంచి అయిజ స్టేజీ వరకు, దాసరపల్లి నుంచి బిజ్వారం వరకు, పెద్దపల్లి నుంచి ఎల్కూరు, విఠలాపురం మీదుగా అయిజ వరకు బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రైవేట్ వాహనదారులు, అధికచార్జీలు వసూలు చేస్తూ, పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ పనులకు, ఆయా గ్రామాలకు చెందిన రైతులు వివిధ పనుల నిమిత్తం వెళ్లేందుకు ప్రతిరోజు 3కి.మీల మేర కాలినడకన వెళ్లివస్తున్నారు. వృద్ధులు, పిల్లలు, మహిళలు గత్యంతరం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



సద్దలోనిపల్లి స్టేజీ నుంచి నేతువానిపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. అద్దంలాంటి రోడ్డున్నా అద్దాల బస్సులు తిరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామం నుంచి సద్దలోనిపల్లి స్టేజీ వరకు కాలినడకన వెళ్లి బస్సులు ఎక్కి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది.

– లవన్న, సద్దలోనిపల్లి

అధికారులు పట్టించుకోవడం లేదు



మల్దకల్ నుంచి కుర్తిరావులచెర్వు మీదుగా అయిజ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. వివిధ పనుల నిమిత్తం అయిజ–గద్వాలకు వెళ్లేందుకు 4కి.మీల దూరం కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పాఠశాలలు, కళాశాలల సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– బుడ్డన్న, కుర్తిరావల్ చెర్వు

బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం



రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాలను పరిశీలించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. వెంటనే ఆయా రూట్లకు బస్సు సర్వీసులను కొనసాగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

– మంజుల, డిపో మేనేజర్, గద్వాల

సమ్మెను జయప్రదం చేయాలి



గట్టులో ఆశా వర్కర్లతో కలిసి పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీఐటీయూ నర్సింహ

గట్టు: రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఫిబ్రవరి 16న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఆశా వర్కర్లు వైద్యాధికారులకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే దేశ వ్యాప్తంగా సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చి న తర్వాత దేశంలో పెట్రోలు ధరలు, వంట గ్యాస్, ఇతర నిత్యవసర ధరలు పెరిగి సామాన్యులకు భా రంగా మారినట్లు ఆరోపించారు. దేశ వ్యా ప్తంగా నిర్వహించే సమ్మెకు అన్ని వర్గాల వారు మద్దతు తెలిపి, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సరస్వతి, చంద్రకళ, రాధ, లక్ష్మి, వీరేశమ్మ, సుజాత, అనురాధ, గోపాల్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న ఇన్‌చార్జీ ఎంఈఓ

అయిజ: ఈనెల 24న మండల కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్, క్విజ్‌కు సంబంధించిన కరపత్రాలను మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జీ ఎంఈఓ నరసింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో మెదటి సారిగా ఉపాధ్యాయులు దాతలు, నిర్వాహకులకుగా మారి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలో ని అన్ని కేజీబీవీల నుంచి 8,9,10 తరగతుల విద్యార్థినులు ఒక్కొక్కరు చొప్పున పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, శేషఫణి శర్మ, భాస్కర్, జ్యోతి, అరుణ, గాయత్రి, తిమ్మప్ప, రాజేంద్రకుమార్, లక్ష్మన్న, రఘు, పరశురాం పాల్గొన్నారు.

బాల్కసుమన్ వ్యాఖ్యలపై నిరసన



మానవపాడు బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అయిజలో ఎస్‌ఐ నరేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మానవపాడు: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్‌మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో బాల్కసుమన్ వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాల్కసుమన్ చిత్రపటానికి నిప్పంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిని బాల్క సుమన్ విమర్శించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరమేష్, ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

అయిజ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నరేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పీసీసీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేక్షావలి ఆచారి, మద్దిలేటి, పాండురంగ, సాంబశివుడు, జయన్న పాల్గొన్నారు.

రాజోళి: రాజోళి పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నా యకులు ఎస్‌ఐ జగదీశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దస్తగిరి, మూగెన్న, భూషణం, నాగేష్ పాల్గొన్నారు.

ధరూరు: రేవులపల్లిలో కాంగ్రెస్ నాయకులు బాల్కసుమన్‌పై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు దేవన్న, టైలర్ సురేష్, డ్యాం రాజు, నాగన్నలు ఎస్‌ఐ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని, పదువులు చే జారేసరికి బీఆర్ఎస్ శ్రేణులు మతితప్పి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ నరేష్‌కుమార్

శాంతినగర్: ఇసుక, లిక్కర్ అక్రమరవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని శాంతినగర్ నూతన ఎస్‌ఐ యం.సంతోష్ అన్నారు. శాంతినగర్ పట్టణ నూతన ఎస్‌ఐగా మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ నరేష్ ఇటీవల బదిలీ కావడంతో ఆయన స్థానంలో సంతోష్ వచ్చారు. కొత్తగా వచ్చిన ఎస్‌ఐకి కార్యాలయ సిబ్బంది శాలువా, బొకేతో స్వాగతం పలికారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇసుక, లిక్కర్, అక్రమ రవాణాపై స్పెషల్ ఫోకస్ పెడతానన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు వడ్డేపల్లి మున్సిపాలిటీ, వడ్డేపల్లి మండల ప్రజలందరు పోలీసులకు సహకరించాలని కోరారు.

అయిజ: రోడ్డుపై ప్రయాణించే వారందరూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ నరేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రధాన రోడ్లపై పోలీసు బృందం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. వాహనాలకు తప్పనిసరిగా అనుమతి పత్రాలు ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపడం, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాపోయారు. నిబంధనలు పాటించని వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

రక్తదానం గొప్పది



ధరూరు: అన్ని దానాల కన్న రక్త దానం గొప్పదని, యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని బ్లడ్‌బ్యాంక్ డాక్టర్ వెనీమా అన్నారు. మండలంలోని మార్లబీడులో శివస్వాములు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందన్నారు. తలసేమియా, అత్యవసర చికిత్సలకు రక్తం ఎంతో అవసరమవుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి కేంద్రం పెద్దపీట



గద్వాల రూరల్: మహిళల సంక్షేమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసి అనేక పథకాలు అమలు చేస్తోందని బీజేపీ జిల్లా కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. మంగళవారం జిలాం కార్యాలయంలో శక్తివందన్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శక్తివందన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి మహిళల అభ్యున్నతికి కేంద్రం చేస్తున్న కృషిని తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రారెడ్డి, రామాంజనేయులు, బండల వెంకట్రాములు, బలిగెర శివారెడ్డి, బండల పద్మావతి, కృష్ణవేణి, కుమ్మరిశ్రీనివాసులు, స్వప్న పాల్గొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత



అయిజ: బాలల పరిరక్షణ విభాగంపై పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌ఐ నరేష్‌కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడారు. పోక్సో చట్టం అమలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలకు అందించే పౌష్టికాహారం, జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ విభాగం పనితీరు, బాలల ఆరోగ్యం, విద్య తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలతో పనిచేయించకుండా చదువుకునేలా హక్కులను కాపాడాలన్నారు. నిర్లక్ష్యానికి గురైన పిల్లల గురించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ర్యాగింగ్ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి



గద్వాల అర్బన్: ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ సమితి కార్యాలయంలో కేటీదొడ్డి మండల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో కన్వీనర్ బుచ్చిబాబు, మండల కమిటీ నాయకులు ఉన్నారు.

నులిపురుగులను నిర్మూలిస్తేనే ఆరోగ్యం



అలంపూర్‌లో టాస్క్‌ఫోర్స్ కమిటీ అధికారులతో మాట్లాడుతున్న మండల వైద్యాధికారిణి

అలంపూర్: నులి పురుగులను నిర్మూలిస్తేనే ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల వైద్యాధికారిణి ప్రసూనరాణి అన్నారు. అలంపూర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ, మహిళా సమాఖ్య భవనంలో అంగన్‌వాడీ టీచర్లకు, పీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు నులి పురుగుల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించడానికి ఈ నెల 12న మొదటి సంవత్సరం నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఆగస్టు, ఫిబ్రవరి నెలల్లో విద్యార్థులకు, ఇతర పిల్లలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు పిల్లలకు హాఫ్ ట్యాబ్లెట్, 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఒక ట్యాబ్లెట్ ఇవ్వాలని తెలిపారు. మండలంలో 25 పీఎస్‌లు, 7 యూపీఎస్‌లు, 9 జెడ్పీహెచ్‌ఎస్‌లు, 8 ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలలో ఆల్బెండజోన్ ట్యాబ్లెట్స్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆల్బెండజోల్ ట్యాబ్లెట్స్‌ను అన్నం తిన్న తర్వాత వేసు కోవాలని తెలిపారు. పిల్లలు మట్టిలో ఆడటం, చేతులు సబ్బుతో శుభ్రంగా కడగకపోవడం, బహిరంగ మలవిసర్జన చేయడం వంటి కారణాలతో నులిపురుగులు కడుపులో వ్యాప్తి చెందుతాయన్నారు. నోటిలో అవాసం ఏర్పర్చుకొని మనం తీసుకొనే ఆహారం తినేస్తాయన్నారు. రక్తహీనత, కడుపు నొప్పి, వికారం, చేతులు కాళ్లు లాగడం వంటి లక్షణాలుంటాయన్నారు. ఈ నెల 12వ తేదీన విద్యార్థులకు ట్యాబ్లెట్స్ అందజేస్తారని తెలిపారు. ఎవరైనామిస్సయితే ఈ నెల 19న వారికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు అక్కమ్మ, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న నర్మద

గట్టు: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద తెలిపారు. మంగళవారం గట్టులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులను కల్పించాలని ఆమె కోరారు. ఉన్నత పాఠశాలలో సమస్యల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వాటన్నింటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టిని సారించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి



ఆస్పత్రి వద్ద బీజేపీ నాయకుల నిరసన

అలంపూర్: వంద పడకల ఆస్పత్రి ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తెవాలని ఉండవెల్లి మండల బీజేపీ అధ్యక్షుడు పడిగు వెంకటేష్ డిమాండ్ చేశారు. అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని బీజేపీ నాయకులు మంగళవారం సందర్శించారు. ఆస్పత్రిని ప్రారంభించిన వైద్య సేవలు వినియోగంలో లేకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడారు. అలంపూర్ చౌరస్తాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హుటాహుటిన శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఏడాదిలోనే నిర్మాణం పూర్తి చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఓట్లు దండుకోవడానికి వైద్య పరికరాలు, వైద్యులు లేకుండానే ప్రారంభించినట్లు తెలిపారు. ఆస్పత్రి ప్రారంభించి మూడు నెలలు గడిచినా ఇప్పటికి ఇక్కడ వైద్య సేవలు పొందే అవకాశం కల్పించడం లేదన్నారు. వంద పడకల ఆస్పత్రిలో వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

గద్వాల అర్బన్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆ జిల్లా అధ్యక్షుడు అతిఖుర్ రహ్మాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గద్వాల నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా సవారన్న, ప్రధాన కార్యదర్శిగా చింతరేవుల ముని, సెక్రటరిగా తిమ్మప్ప, కోశాధికారిగా వెంకట్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఈసీ మెంబర్ ధనుంజయ్, అలంపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మధుసూదన్ గౌడ్, యేసు, రాజు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతి



నగదు బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

అయిజ: మండల కేంద్రంలోని ఉప్పల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు రూ.25 వేల నగదు బహుమతులు అందజేశారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 1,2,3 గ్రేడ్ పాయింట్స్ సాధించిన పల్లవి, రేణుక, తరుణ్ కుమార్ ఆచారి, తేజశ్రీ, పుష్పలత, నవీన్ కుమార్‌లకు ఘాటిఘ లీలావతి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు ఘాటిఘ శ్రీధరాచారి శాలువాలు, పూలమాలలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నరసింహులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎండలకు కూలీల అవస్థలు



ఉండవెల్లిలోని మండుటెండలో మిర్చిలో తెల్లకాయను ఏరుతున్న కూలీలు

ఉండవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండలు భగ్గుమంటున్నాయి. పంట పొలాల్లో మిర్చి పంట తెంపడానికి వెళ్తున్న కూలీల ఇబ్బందులు పడుతున్నారు. సాగు విస్తీర్ణం తగ్గి పనులు తగ్గడంతో కూలీలకు పని కొరత ఏర్ప డింది. చలి కాలం పూర్తికాక ముందే ఎండల తీవ్రతను తట్టుకోలేక పొలాల్లో పని చేసే కూలీలు భ యాందోళనకు గురవుతున్నారు. ఎండనుంచి ఉపశమనం కోసం తలపై తుండువ వేసుకుని ఎర్రమిర్చిలో తెల్లకాయను ఏరడానికి పనులకు వెళ్తున్నారు.

పోస్టుకార్డుల ఉద్యమం

కొత్తకోట రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు స్వయంగా విద్యార్థులే సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపే విధంగా పోస్టుకార్డు ఉద్యమాన్ని 'డయల్ యువర్ విలే జ్' కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐ సంస్థ నిర్వహిస్తోంది. అందులో భాగంగా మంగళవారం కొత్తకోటలోని ప్రభుత్వ పాఠశాలలలో స్థానిక జేఎస్ఆర్ ఫౌండేషన్ ని ర్వాహకులు విద్యార్థులతో పోస్టుకార్డులు రాసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉద్యమం ద్వారా సీఎంకు సమస్యలు తెలి సేలా చేస్తామని నిర్వహకులు సతీష్‌రాజ్ తెలిపారు.